హాస్యం హాస్యం

— మహర్షి

# సోడా... సోడా!

గున్నారావును అర్జంటుగా వచ్చి పార్కులో కలవమని గుణవతి ఫోన్ చేసి హుకుం జారి చేసింది. బాస్ అసలే తాసుపాములా బుసకొడతాడు. అందుకే ముక్కుతూ మూలుగుతూ లోపలకెళ్ళి బాస్‌కి కా.. కు... కే... కారణం చెప్పి ఓ గంట పర్మిషన్ తీసుకుని పరుగులు పెడుతూ పార్కుకు చేరుకున్నాడు. ఒకవేళ రాలేకపోతే గుణవతి ఖటీఫ్ చెబుతుందని భయం. గుణవతి రాలేదు. ఆమె కోసం ఎదురు చూశాడు. బాస్ ఇచ్చిన టైమ్ అయిపోతున్నది. వెళ్ళిపోతే ఆమె ఖటీఫ్ చెబుతుందనీ భయంతో టెన్షన్ ఫీలవుతూ చేతులు వెనక్కి కట్టుకుని అటు ఇటు పచార్లు చేస్తున్నాడు. అయినా ఆమె రాలేదు. కాళ్ళు పీకుతూనే వున్నాయి. అయినా ఆమె రాలేదు.

ఒంటికాలు సోడాలవాడు కాలు ఎగరేసుకుంటూ వచ్చి "సోడా కావాలా బాబూ!" ఆశగా అడిగాడు.

"వద్దు" చిరాగ్గా వాచ్ వైపు చూచుకున్నాడు గున్నారావు.

"అదేంటి బాబయ్యా! ఎండలో, చెమట్లు కారుకుంటూ, గానుగెద్దులా తిరుగుతున్నారు. నోరు ఎండిపోతుంది ఒక్కటి తాగండి" బ్రతిమాలాడాడు కాలు ఎగరేసుకుంటూ.

"నోర్ముయ్! నాకు సోడా వద్దు శీడు వద్దు. కావాలంటే నువ్వే తాగు డబ్బులు నేనిస్తాను" అన్నాడు గున్నారావు విసుగ్గా.

"నేనంత వెర్రి వెధవననుకున్నారా? ఇలాంటి ఎదవ సోడాలు తాగే అలవాటు మా ఇంటా వంటా లేదు. నాకు దాహమైతే ఎంచక్కా కూల్‌డ్రింక్ తాగుతాను. హు... హు" సాగదీశాడు కాలు గబగబా ఎగరేసి.

"నేను మరీ వెధవలా కనబడుతున్నానా? వెళ్ళెళ్లు" గట్టిగా విసుక్కున్నాడు గున్నారావు.

"వెళతానండీ! వెళ్ళక మీ దగ్గర గోతికాడ నక్కలా కూర్చుంటాననుకున్నారా? వెళుతున్నాను. మీరు ఎదురు చూసే ఆడాళ్ళు ఓ పట్టాన టాయిలెట్ అయి రారుమరి. మీకు అలా తిరిగి తిరిగి కాళ్లు పీకుతాయి. అయినా ఆమె రాదు. మీరు కా... కీ... కూ... కారణం చెప్పి పర్మిషన్ తీసుకొచ్చిన టైమ్ అయిపోతుంది. అయినా ఆమె రాదు. మీకు టెన్షన్‌తో పాటు బిజీ పెరిగిపోతుంది. అయినా ఆమె రాదు. మీకు నీరసం వస్తుంది. అయినా ఆమె రాదు. మీకు నోరు ఎండిపోయి దాహం అవుతుంది. అయినా ఆమె రాదు. మీ కళ్ళు బైర్లు కమ్మి మీ కళ్ళకు అంతా మసక మసకగా కనపడుతుంది. అయినా ఆమె రాదు. మీరు స్పృహా తప్పి పడిపోతారు. అయినా ఆమె రాదు. చుట్టుప్రక్కల వాళ్ళు మిమ్మల్ని చూసి నన్ను పిలిచి, నా సోడా కొట్టించి మీ మొహాన చల్లి, మీకు తాగించి తీసుకెళ్ళి ఆ ప్రక్కనున్న హాస్పటల్‌లో పడేస్తారు. అయినా ఆమె రాదు. మీకు సిలైన్ ఎక్కిస్తారు. అయినా ఆమె రాదు. మీ గుండె బలహీనంగా కొట్టుకుంటున్నదని మీ వంటినిండా సూదులు గుచ్చుతారు. అయినా ఆమె రాదు. మీ గుండెకు ఆపరేషన్ చేస్తారు. అయినా ఆమె రాదు. మీకు ఆపరేషన్ సక్సెస్ కాదు. అయినా ఆమె రాదు. మీరు జబ్బుతో చిక్కిపోతారు. మొహమంతా ముడతలు పడి వికారంగా తయారవుతారు. మిమ్మల్ని చూసి గుర్తుపట్టలేని స్థితి వుండగా అప్పుడు వస్తుంది. చూడటానికే అసహ్యంగా వున్న మిమ్మల్ని చూసి..."

"ఇంకా చెప్పకురా బాబూ! నీ సోడా వద్దన్న పాపానికి మరీ ఇంత దారుణంగా వూహించి నన్ను చిత్రవధ చేయకు బాబూ! ఒకటి కాదు నాలుగు సోడాలు తాగుతాను" బ్రతిమాలి అందుకుని గబగబా త్రాగి బ్రేవ్‌మని తేల్చి "హి... హి... హి... నీ సోడాలు ఎంత బాగున్నాయో!" ముద్దుగా చెప్పాడు గున్నారావు. సోడాలు మరీ అంత బాగున్నాయా సార్!" అనుమానంగా అడిగాడు కాలు ఎగరేస్తూ.

"అవును. మీ అమ్మతోడు. నీ నాన్న తోడు. హి... హి... హి..." పళ్ళు బయటపెట్టి ఇకిలించాడు గున్నారావు.

"సార్! మీరు ఏం టూత్‌పేస్ట్ వాడతారు?"

"కచ్చికల్ పేస్ట్" విలాసంగా చెప్పాడు.


"అందుకే మీ పళ్ళు గారపట్టి అసహ్యంగా వున్నాయి. ఎప్పుడైనా మీ పళ్ళను మీ లవర్ చూసిందా?" అనుమానంగా అడిగాడు ఒంటికాలు సోడాలవాడు.

"చూడలేదు"

"అందుకే ఇంక మీతో మాట్లాడుతున్నది. మీ పళ్ళను చూసిన ఏ ఆడదైనా మిమ్మల్ని ఛ... కొట్టి తుర్రుమంటుంది"

"ఆ..." అన్నాడు గున్నారావు.

"ఆ... అవును. అందుకే మీరు మా



ఇంట్లో తయారు చేసిన చాలా మంచి టూత్‌పౌడర్. రంపపు పొడితో మీలాంటి వారికోసం తయారుచేసింది..." సంచిలో నుండితీసి అందించాడు.

గున్నారావు అనుమానంగా చూశాడు.

"ఏమిటలా చూస్తున్నారు ఒక్కసారి వాడండి మీ పళ్ళు మటుమాయం. ఛీ... ఛీ... మీ పళ్ళ పాచి మటుమాయం. అది జేబులో పెట్టుకోండి సార్! నేను హిప్నాటిజం నేర్చుకున్నాను."

"సోడాలు అమ్ముకోలేక నీకు హిప్నాటిజం దేనికోయ్!" అనుమానంగా అడిగాడుగున్నారావు.

"ఎందుకేమిటండీ! మీలాంటి మొండోళ్లు నా సోడాలు తాగనని మొండికేసి గానుగెద్దులా తిరిగితే నా గతేం కానూ? అందుకే హిప్నాటిజంతో నా బిజినెస్‌ను హాయిగా చేసుకుంటున్నానన్నమాట. హ్వా...హ్వా..." అన్నాడు.

"వార్నీ! అందరూ నీ మాట వింటారని నమ్మకం ఏమిటి?"

"కావాలంటే తడాకా చూడండి. ఆ కనిపించే మనిషి చేత ఎన్ని సోడాలు తాగిస్తానో మీరు తిలకించండి" అంటూ కాలు ఎగరేసుకుంటు అటువైపు కదిలాడు సోడాలవాడు.

ఆ చెట్టు క్రింద ఓ గున్న ఏనుగు శాల్తీగలాయన ముందు వేరుశనగకాయలు కుప్పపోసుకుని ఆనందంగా తింటున్నాడు.

"సార్! సోడా యిమ్మంటారా?" ఒంటి కాలు సోడాలవాడు నవ్వుతూ అడిగాడు. అతను ఏమనుకున్నాడో ఏమో! భయంకరంగా అరుస్తూ వేరుశనగ కాయల్ని గబుక్కున ముందుకు లాక్కుని "నాకు సోడా వద్దు గోలీ కాయ వద్దు. అదంటే నాకు పరమ అసహ్యం" మొహంలో ఫీలింగ్స్ చూపుతూ చెప్పాడు.

"అరే! మీరు భలేగా తింటున్నారే!" ఆశ్చర్యంగా మొహంపెట్టి అడిగాడు సోడాలవాడు.

"నువ్వెన్ని వేషాలు వేసినా నేను సోడా తాగనుకాక తాగను"

మీ శరీరం గాలి కొట్టిన ట్యూబులా ఉబ్బిపోతూ వుంటుంది. ఆయాసం పెరుగుతుంది. గాలి పీల్చుకోలేరు. తినకపోతే నీరసం తింటే అరగదు. మీరు కదలలేరు, నడవలేరు. మీ పడక అంపశయ్య అవుతుంది. అప్పుడు మిమ్మల్ని హాస్పటల్‌లో చేర్పిస్తారు. మీకు లేని జబ్బు లేదని డాక్టర్లు చెపుతారు. మీలో కొవ్వు పెరిగిపోయిందని మీ ఒంటికి కన్నం పెడతారు. మీలోని కొవ్వును, రక్తాన్ని బక్కెట్లు, బక్కెట్లు బయటకు తీస్తారు. క్షణాల్లో మీరు గాలి తీసిన తిత్తిలా తయారవుతారు. సాగిపోయిన మీ శరీరం మడతలు పడి పరమ అసహ్యంగా తయారవుతుంది. మిమ్మల్ని మీరే పోల్చుకోలేని పరిస్థితి. మిమ్మల్ని చూసి అందరూ అసహ్యించుకుంటారు. చివరకు జీవితం మీద విరక్తి కలిగి, ఈ పార్క్‌కే వచ్చి, నా సోడా ప్రీతిగా తాగి ఓ తాడు తీసుకుని ఈ చెట్టుకే..."

"వద్దు నాయనా వద్దు. మరీ నన్ను హీనాతి హీనంగా, దీనాతి దీనంగా చిత్రీకరించి చంపకు. ,అంతేకానీ, నా ఫ్యూచర్‌ను పంచరంగులలో చూపించి భయపెట్టకు" బ్రతిమాలాడు భారీ శాల్తీ.

సోడాల వ్యాపారీ! నాకంటే బాగా సంపాదిస్తున్నావు కదా! నీ లౌక్యం ముందు అందరూ బలాదూరే! అని గున్నారావు అనుకుంటుండగా గుణవతి గునగునా నడుచుకుంటూ వచ్చి "ఎవతిని నోరెళ్ళబెట్టి చూస్తున్నావు."

గున్నారావు జరిగినదంతా వివరించాడు. ఆమె ఈజీగా తీసిపారేసింది అతని విషయాన్ని.

సోడాలవాడు ఎగురుకుంటు వచ్చి గుణవతికి సోడా యివ్వబోయాడు. ఆమె అతన్ని ఛీదరించుకున్నది.

"ఏంటమ్మా! నేను ముష్టివాడివలె కనబడుతున్నానా? సోడా అవసరం లేకపోతే వద్దని చెప్పండి. వద్దంటే నేనేం చేస్తాను! ఈ విషయం మీ అన్నయ్యతో చెబుతాను. అంతే! ఆయనగారు అగ్గిమీద గుగ్గిలంలా మండి ఈయనగారి కాళ్ళు చేతులు విరగతీయించి, మిమ్మల్ని వేరే సన్యాసికిచ్చి కట్టబెడతాడు. అప్పటితో ఏం కాదు. ఈయనగారు దేకుక్కుంటూ, పాక్కుంటూ సెంటర్లో కూర్చుంటారు. మీరేమో వేరే వారిని పెళ్ళి చేసుకుని, ఈయనగారిని ప్రేమించిన నేరానికి ఆయనతో కాపురం చేయలేక చెంబులు, చెంబులు కన్నీళ్ళు కార్చుకుంటూ తెలుగు సినిమాల్లో హీరోయిన్‌లా కుమిలిపోతుంటారు. ఇక ఈయనగారేమో...

"వద్దు. ఆపు..." అరిచింది గుణవతి.

"సోడా యిమ్మంటారా?" ఆశగా అడిగాడుసోడాలవాడు.

"వద్దు. నాకీసోడా వద్దు, ఈ పార్కు వద్దు, ఈ ప్రేమ వద్దు, ఈ పెళ్లి వద్దు. జీవితాంతం కన్యగానే ఈ సోడా తాగకుండా హాయిగా బ్రతుకుతాను" అని లేచి "సోడా తాగక జీవితం హాయి హాయి హామ్ హామ్"అంటూ పాట డుకుంటూ ట్రాన్స్‌లో వెళ్ళిపోతుంటే

గున్నారావు కోపంగా సోడాల వాడిని పట్టుకుని సోడా కొట్టి బలవంతాన సోడా తాగిస్తున్నాడు. ◆


# అపూర్వ శక్తిగల ఉంగరం

మీరు ఇప్పుడు నిరాశ చెందకండి. శుభ ముహూర్తంలో గ్రహానుసారం తయారు చేయబడిన ఈ తాంత్రిక ఉంగరం ధరించడం వలన కోరుకున్న స్త్రీ లేదా పురుషుని వశం చేసుకునే వీలుంది. కఠిన హృదయులు కూడా మీ వశంలోకి వచ్చి, మీ అడుగుజాడలలో నడుచుకుంటూ మీ ఆజ్ఞను శిరసావహిస్తారు. ఇష్టపడిన వారితో వివాహం జరుగుతుంది. ఉద్యోగం దొరుకుతుంది. ప్రేతాత్మలతో మాట్లాడవచ్చు. కోర్టులో గెలిచే అవకాశం వుంది. పరీక్షలలో ఉత్తీర్ణులవ్వచ్చును. వ్యాపారంలో లాభం వస్తుంది. దుష్ట గ్రహాలు శాంతిస్తాయి. జీవితం సుఖశాంతులతో నడుస్తుంది.

ఈ తాంత్రిక ఉంగరం యొక్క వెల రూ. 51/— 24 గంటలలో వెంటనే ప్రభావం చూపిస్తుంది. మీ పేరు ప్రకారం అష్టధాతువులతో తయారు చేయబడుతుంది. వెండీవారి ప్రత్యేక సికిందర్ ఉంగరం వెల 151/— తపాలా ఖర్చులు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉంగరాల ప్రభావం ఎప్పుడూ తప్పుగా పని చేయదు. వీటి ప్రభావం సరిగా కనుక లేకుంటే మీరు చెల్లించిన మూల్యానికి రెట్టింపు వాపసు చేయబడుతుంది. ఇది వాస్తవం కాదని నిరూపించగల్గినట్లయితే అట్టివారికి రూ. 1000/— నగదు రూపములో ఇవ్వబడుతుంది. ఒకసారి వాడి చూడండి. మీకే తెలుస్తుంది.

వి.పి.పి. ద్వారా తెప్పించుకునే చిరునామా:

**KABIR ASHRAM (M/92)**

**P.O. Maira Barith (GAYA)**